KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 179 | శనివారం 31 మే 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

WE ARE HIRING!
+91 928 104 1008
Content Writers
District Reporters
Mandal Reporters
Advertising Executives
Constituency Reporters
Male & Female Reporters
APPLY NOW
Email Your Resume To:
krtv.md@gmail.com

## ఆస్తుల కోసమే గొడవ : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



కేసీఆర్ కుటుంబంలో ఆస్తుల కోసమే కేటీఆర్ , కవిత , హరీష్ రావు మధ్య గొడవలు జరుగుతున్నాయని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. కానీ వారు విడిపోకుండా ఉండటానికే ఇంత డ్రామా చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ లో కవిత లేఖ , హరీష్ రావు వ్యాఖ్యలు పార్టీలో అంతర్గత సంక్షోభాన్ని సూచిస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారని, రీజినల్ రింగ్ రోడ్ లాంటి ప్రాజెక్టులు ఆగిపోయాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోగా.. ప్రజలు ఆ పార్టీని మరచిపోయారని విమర్శించారు.

## 2004లోనే చంద్రబాబు చరిత్ర ముగిసింది


### : జగదీష్ రెడ్డి



మహానాడులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఖండించారు. 2004లోనే తెలంగాణలో చంద్రబాబు చరిత్ర ముగిసిపోయిందన్నారు. చంద్రబాబు వల్లే హైదరాబాద్ అభివృద్ధి జరిగింది అనడం హాస్యాస్పదం అని సెటైరికల్ కామెంట్స్ చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తాజాగా మాట్లాడుతూ..'మహానాడులో చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం. టీడీపీ మహానాడులో తెలంగాణ ముచ్చటెందుకు?. 2004లోనే తెలంగాణలో చంద్రబాబు చరిత్ర ముగిసింది.

## జూన్ 4న వెన్నుపోటు దినంగా నిర్వహిస్తున్నాం

### వైసీపీ నేత సెన్సేషనల్ కామెంట్స్



ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే నెల(జూన్) 4వ తేదీన కూటమి అరాచక పాలన పై వెన్నుపోటు దినంగా నిర్వహిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో శుక్రవారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి, నేతలు 'వెన్నుపోటు దినం' పోస్టర్ రిలీజ్ చేశారు.



# ఇచ్చిన హామీని నెరవేర్చాను -ప్రధాని మోదీ

- పాక్‌ను మోకాళ్లపై నిలబెట్టాం - నయా భారత్ శక్తిని చూపించాం
- ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు భారత్ శక్తి అర్థమైంది
- ఉగ్రవాదానికి మళ్లీ మద్దతిస్తే పాము తలను నాశనం చేస్తాం -ప్రధాని

పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నెరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు.

పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు



- ఎర్రవెల్లిలో కీలక భేటీ - కేసీఆర్, హరీష్‌రావు చర్చలు ముగింపు"
- కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకానున్న కేసీఆర్
- ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ వెనుక కుట్ర? - ఎల్ అండ్ టీ అభ్యంతరాలపై కేసీఆర్ ఆగ్రహం
- ప్రాజెక్టు నిర్మాణంపై పూర్తి వివరాలు వినిపించేందుకు సమయం ఇవ్వాలి
- కమిషన్‌ను రాజకీయ రంగంలోకి లాగొద్దు
- ఎలక్షన్ ఓటమి తరువాత విచారణలు ప్రారంభం - కాంగ్రెస్ కుట్ర స్పష్టం
- ఎన్‌బీఎస్‌ఏ నివేదిక డొల్లపడి పోయింది - నిర్మాణ సంస్థ లేఖ ఆధారంగా కేసీఆర్ స్పందన

# రాజకీయ కక్షతోనే కాళేశ్వరం కమిషన్

ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు చేశారని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు.

కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థ L&T తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్‌ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పొర్తయ్యేవరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు.

కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు తెలిసింది.

## యుద్ధం చేసేటోనికి తెలుస్తుంది..

### సీఎంపై బీజేపీ ఎంపీ ఫైర్..!



- యుద్ధం మాటలతో కాదు - చేస్తేనే తెలుస్తుంది!
- మోడీ నేతృత్వంలోనే పీఓకే భారత్‌లో కలుస్తుంది: బీజేపీ ధీమా
- రాఫెల్‌పై కాంగ్రెస్ అసత్యాలు చెబితే కేసులు పెట్టి బొక్కలేస్తాం!
- భారత్ సైన్యం వెనుక మేమున్నాం
- దేశం ఏమనుకుంటుందో మోడీకి తెలుసు

## బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలు బాగుపడ్డట్లు చరిత్రలో లేదు..

- జెండా, అజెండా బీఆర్ఎస్సేనని స్పష్టం"
- 'ఆపరేషన్ కగార్ పేరిట బీజేపీ దుశ్చర్యలు
- బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే ప్రసక్తే లేదు



## ఈటల బీజేపీలో ఉన్నా మనసు బీఆర్ఎస్ మీద ఉంది


### : మహేష్ కుమార్ గౌడ్

- ఈటల మనసు బీజేపీలో కాదు, బీఆర్ఎస్ పైనే
- షామిర్ పేటలో హరీష్-ఈటల సీక్రెట్ భేటీ
- బీఆర్ఎస్-బీజేపీ ఒక్కటేనని వందసార్లు చెప్పాం
- ఇందిరమ్మ ఉక్కుమనిషి, పార్లమెంట్ రికార్డ్స్ చదివి మాట్లాడాలి: మహేష్ గౌడ్




## నేటి మాట

ప్రపంచమంతా బాధలతో నిండి ఉంది,అది అధిగమించడంతో కూడా నిండి ఉంది.



- సరోజినీ నాయుడు



# సంపద సృష్టిలో తెలంగాణదే అగ్రస్థానం

- హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దాం
- తలసరి ఆదాయంలో దేశంలో తొలి స్థానానికి తెలంగాణ బీఆర్ఎస్ పాలన ఫలితం
- కాళేశ్వరం ప్రాజెక్టు చైనా త్రీ గార్జియస్ డ్యామ్‌కు సాటిగా నిలిచింది
- ఐటీ రంగంలో 10 లక్షల ఉద్యోగాలు -రూ.2.41 లక్షల కోట్ల ఎగుమతులు- బ్రిడ్జ్ ఇండియా వీక్‌లో కేటీఆర్

బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్యం? అన్న అంశంపై లండన్ బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో కేటీఆర్ ప్రసంగించారు. సంపద సృష్టి, సమాన పంపిణీలో తెలంగాణదే అగ్రస్థానం అని తెలిపారు. దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ నిరూపించిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.

## జాబితా ఫైనల్ అయ్యింది

### ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి కీలక ప్రకటన..

- 2.10 లక్షల మందికి లబ్ధి
- చెంచు గిరిజనులకు ప్రత్యేకంగా 9200 ఇండ్లు
- ధరల నియంత్రణకు కమిటీ రాబోతోంది - పారదర్శకతపై ప్రభుత్వం ధీమా
- ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న ప్రాంతాల్లోనూ సమానంగా ఇండ్లు
- ఇందిరమ్మ ఇండ్లకు రూ.130 కోట్లు విడుదల - 24 వేల ఇండ్లకు నిర్మాణ ప్రారంభం - మంత్రి పొంగులేటి



ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. చెంచులకు 9200 ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు.

# ఆస్తుల కోసమే గొడవ
## : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

జూన్ 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి జిల్లాలో పర్యటిస్తారని.. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని వివరించారు. గత పాలకుల వలన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, మహాలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి నిధులు ఇవ్వడంలో అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

# బడే మియా మాటలకు వత్తాసుగా చోటే మియా

పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో భాగంగా భారత సైన్యం సామర్థ్యాన్ని దేశ ప్రజలు పండుగ చేసుకుంటుంటే, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలు మాత్రం అపహాస్యం చేసేలా మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు.. దేశ సైనికుల పోరాటాలను తక్కువ చేసేలా మాట్లాడటం బాధాకరమన్నారు. భారత్‌కు చెందిన రఫెల్ యుద్ధ విమానాలు ఎన్ని కూలాయని రాహుల్ అడగటం నిజంగా సిగ్గచేటన్నారు. శుక్రవారం ఢిల్లీ నుంచి మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి.. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

'రాహుల్ అడగాల్సింది.. ఎన్ని రఫెల్ విమానాలు కూలాయి అని కాదు.. ఎంతమంది ఉగ్రవాదులు చనిపోయారు అని అడిగితే బాగుండు. ఎన్ని రఫెల్ విమానాలు కూలాయి లెక్క చెప్పండి అని.. రాహుల్ రేవంత్ లు అడుగుతున్నారు. రాహుల్ కు 55 ఏళ్లు వచ్చినా, ఇంకా మెచ్యూరిటీ రాలేదు. బడే మియా మాటలకు వత్తాసుగా, చోటే మియా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. సైనికుల సాహసాన్ని అవమానిస్తున్నారు. ఇప్పటికే ఎంపీల బృందాలు .. ప్రపంచంలోని అన్ని దేశాలు తిరుగుతున్నారు. పాక్ వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియచేస్తున్నారు. రాహుల్, రేవంత్ ల మాటలను దేశ ప్రజలు చూస్తున్నారు. ఢిల్లీలో రేవంత్ మూడు రోజులు ఉన్నా.. రాహుల్ దర్శనం దక్కలేదు.. అవమానానికి గురై వెనక్కి పోయారు. భారత సైనికులను తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం

దేశ భద్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారు. దేశ ప్రజలు ముక్త కంఠంతో ఖండించాలి. రేవంత్ మన పాకిస్తాన్ అని మాట్లాడారు. రాహుల్ ప్రధాని అయి ఉంటే.. పీఓకేను స్వాధీనం చేసుకుంటారు అని రేవంత్ వ్యాఖ్యానిస్తున్నారు. ఈ జన్మలో రాహుల్‌కు ప్రధాని అయ్యే అవకాశం రాదు. పాక్ ఎటువంటి దాడులు చేసినా, మోదీ సర్కార్ ఊరుకోలేదు. ఎప్పటికప్పుడు దాడులు చేస్తూనే ఉన్నాం

కాంగ్రెస్ హయంలో వందల ఉగ్రవాద కార్యక్రమాలు జరిగాయి. దేశంలో ఎన్నో వరుస పేలుళ్లు జరిగాయి. రాహుల్ దుర్బుద్ధి తో మాట్లాడుతున్నారు. మనదేశం పాక్, చైనాలతో యుద్ధం వచ్చినా.. ఉద్రిక్త పరిస్థితులు వచ్చినా ప్రజలందరూ రాజకీయాలు.. కులాలు.. మతాలు పక్కన పెట్టి ఒక్కటిగా నిలబడ్డారు

పహల్గామ్ ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని ప్రజలంతా ఆకాక్షించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఉగ్రవాదులను అంతం చేసేందుకు ఆపరేషన్ సింధూర్ చేపట్టాం,. ఆపరేషన్ సింధూర్ ఎవరికి తెలియని సంఘటన కాదు. ప్రతి క్షణం ఎప్పటికప్పుడు అందరికీ తెలుసు. ఆపరేషన్ సింధూర్ లో 23 నిమిషాల్లో.. పాక్ ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశారు. పాక్ ప్రదానితో కూడా ఒప్పుకున్నారు. పాక్ పై చేసిన దాడుల వీడియోలు ప్రపంచం ముందు సైన్యం పెట్టింది' అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# యుద్ధం చేసేటోనికి తెలుస్తుంది.. సీఎంపై బీజేపీ ఎంపీ ఫైర్..!

పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ అంశంపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రంగా స్పందించారు. యుద్ధం చేసే ధైర్యం, దమ్ము ఉంటేనే మాట్లాడాలని హితవు పలికారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. అలాగే ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. యుద్ధం అనేది మాటలతో మాట్లాడేది కాదు.. అది చేసేటోనికి తెలుస్తుంది. రేవంత్ రెడ్డిది నెత్తి కాదు, కత్తి కాదు.. అంటూ ఆయన వ్యాఖ్యానించారు. దేశం ఏం అనుకుంటుందో మోడీకి తెలుసు. మోడీ నాయకత్వం ఎలా ఉంటుందో భారత ప్రజలకు తెలుసునని వ్యాఖ్యానించారు.

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను మోడీ నేతృత్వంలో భారత్‌కు కలిపే ధైర్యం బీజేపీకే ఉందని స్పష్టం చేశారు. ఇది రాజకీయ దురుద్దేశంతో మాట్లాడే విషయం కాదు.. మోడీ ప్రభుత్వం పీఓకేను భారత్‌లో కలపడం కచ్చితంగా చేస్తుంది. పాకిస్తాన్ త్వరలో రెండు ముక్కలు అవుతుంది. బలూచిస్తాన్ ఏర్పాటవుతుందని ఆయన అన్నారు. ఇక రాఫెల్‌పై అసత్య ఆరోపణలు చేయడం కాంగ్రెస్ నాయకుల అలవాటుగా మారింది. ఇప్పటివరకు ఒక్క రాఫెల్ కూడా కూలలేదు. అవాస్తవాలు చెబితే చట్టపరమైన చర్యలు తప్పవు. కేసులు పెట్టి బొక్కలేస్తాం అని రఘునందన్ హెచ్చరించారు.

భారత్ సైన్యం వెనుక మేము ఉన్నామని, వారికి మద్దతుగా నిలబడతామని చెప్పేందుకే తిరంగ ర్యాలీలు నిర్వహించినట్లు ఆయన అన్నారు. రేవంత్, రాహుల్ లకు నిజంగా ధైర్యం ఉంటే ఒక బెటాలియన్‌కు నాయకత్వం వహించి వెళ్లాలని చెప్పండి. అలా పంపించడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అందుకు సైన్యంలో లేటరల్ ఎంట్రీ ఉంది. కానీ, నాయకులు దానికి అర్హతను చూపించాలి. రాజకీయ లబ్ధికోసం మాట్లాడడం మంచిది కాదని అన్నారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చాను -ప్రధాని మోదీ

పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు.

పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు

భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటుందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు.

మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

# 17 మంది మావోయిస్టుల లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి



దేశ వ్యాప్తంగా మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా 'ఆపరేషన్ కగారు' ముమ్మరంగా కొనసాగుతోంది. ముఖ్యంగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో భద్రతా దళాలు ప్రతి ఇంచు జల్లెడ పడుతున్నాయి. ఇటీవల కర్రిగుట్టలు, నారాయణపూర్ మాఢ్ అడవుల్లో ఎన్‌కౌంటర్‌లో పదుల సంఖ్యల మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లొంగిపోయిన మావోయిస్టులకు ఆపరేషన్ చేయూత పేరుతో తక్షణ ఆర్థిక సాయం, జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇస్తున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం కొత్తగూడెంలో మొత్తం 17 మంది దళ సభ్యులు ఎస్పీ రోహిత్ రాజు ఎదుట లొంగిపోయారు. అందులో ఆరుగురు మహిళలు కూడా ఉన్నారు. అయితే, లొంగిపోయిన వారంతా బీజీపూర్, సుక్మా జిల్లాకు చెందిన మావోయిస్టులుగా పోలీసులు గుర్తించారు.

ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుతో పాటు 81, 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై మావోయిస్టులు లొంగిపోతున్నారని తెలిపారు. గడిచిన 5 నెలల కాలంలో మావోయస్టు పార్టీలోని 282 మంది వివిధ హోదాల్లో పని చేస్తున్న వారు సరెండర్ అయ్యారని పేర్కొన్నారు. ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు సాయిధ దళాల సంచారం తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో మాత్రమే ఉందని తెలిపారు. సరిహద్దు గ్రామ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టు దళాలకు సహకరించకూడదని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టుల సమాచారం తెలిసినట్లయితే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లేదా జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

**చికిత్స కంటే నివారణే మేలు..**

లొంగిపోయిన మావోయిస్టులకు తెలంగాణ ప్రభుత్వంతో పాటు పోలీస్ శాఖ తగిన రివార్డును ఇస్తుందని, చికిత్స కంటే నివారణే మేలని అన్నారు. మావోయిస్టు అజ్ఞాత సాయిధ దళాలు తెలంగాణ ప్రాంతంలో సంచరిస్తే ఏ ఒక్క దళ సభ్యుడు కూడా పోలీసు శాఖ తీసుకునే చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోలేని వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల వివిధ ప్రాంతాల్లో, కర్రేగుట్టతో పాటు జరిగిన ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. అజ్ఞాత దళ సభ్యులు వారికి సహకరించే మిలిషియా సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు.

# బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలు బాగుపడ్డట్లు చరిత్రలో లేదు..

తండ్రి కేసీఆర్ కు తాను రాసిన లేఖ బయటకు రావడంపై ఎమ్మెల్సీ కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. తన లేఖ ఎలా బయటకు వచ్చిందో.. ఇందులో ఎవరి ప్రమేయం ఉందో తేలాల్సిందే అన్నారు. నాకంటూ ప్రత్యేక జెండా.. అజెండా ఏమీ లేవు.. నా పార్టీ బీఆర్ఎస్సే.. నా నాయకుడు కేసీఆరే అని మరోసారి స్పష్టం చేశారు. పార్టీని కాపాడుకోవడమే తన ప్రధాన అజెండా అని చెప్పారు. పార్టీలో కేసీఆర్ నాయకత్వాన్ని తప్ప మరో నేత నాయకత్వాన్ని తాను ఒప్పుకునే ప్రసక్తే లేదని కుండబద్దలు కొట్టారు. బీజేపీవైపు బీఆర్ఎస్ చూడొద్దు.. బీజేపీ తో పొత్తు పెట్టుకొని బాగుపడ్డ పార్టీలు చరిత్రలో లేవని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తామంటే అస్సలు ఒప్పుకునే ప్రసక్తే లేదని చెప్పారు. పార్టీలో చోటుచేసుకుంటున్న సమస్యలపై, పుట్టుకొస్తున్న కోవర్టుపై అధినేతకు లేఖ రాస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఎన్నో ఆవేదనలు భరించలేక లేఖ రాశానని అన్నారు. తన మీద దృష్టి తగ్గించి ముందు లేఖ లీక్ చేసిన వారిని పట్టుకోండి అని అధిష్టానికి హితవు పలికారు. లేఖ రాయకముందే కేసీఆర్‌ను కలిసే అవకాశం వచ్చింది కానీ.. కలవలేకపోయా అని అన్నారు.

**ఆపరేషన్ కగార్ పేరిట బీజేపీ దుశ్చర్య : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందితే కనీసం మానవత్వాన్ని చూపించకుండా, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా బీజేపీ సంస్కారాన్ని కోల్పోయిందని విమర్శించారు. కగార్‌ను ఆపాలని పదేపదే కోరినా స్పందించకుండా మారణకాండను కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు .

ఇటీవల నిర్వహించిన సరస్వతి పుష్కరాల్లో స్థానిక ఎంపీ గడ్డం వంశీని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. గతంలో యాదగిరిగుట్టలో కూడా రేవంత్ రెడ్డి కుటుంబాన్ని ఆసనాలలో కూర్చుండబెట్టి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కింది ఆసనాలలో కూర్చోబెట్టి అవమానించారని దుయ్యబట్టారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు .

# జూన్ 4న వెన్నుపోటు దినంగా నిర్వహిస్తున్నాం'.. వైసీపీ నేత సెన్సేషనల్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి

అనంతరం సజ్జల మాట్లాడుతూ.. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడి జూన్ 4వ తేదీతో ఏడాది అవుతున్న ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సీఎం చంద్రబాబు ఎప్పుడు అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు.

ఈ క్రమంలో ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి ఫైరయ్యారు. ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి.. వాటి అమలును మరిచారని విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి ఎన్నికల సమయంలో సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని ప్రగల్భాలు పలికారని దుయ్యబట్టారు. అప్పుడు మామకు వెన్నుపోటు పొడిచారు. ఇప్పుడు ప్రజలకు స్ట్రెయిట్ పోటు పొడిచారని సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు.

# సంపద సృష్టిలో తెలంగాణదే అగ్రస్థానం

మొదటి పేజీ తరువాయి

సంపదను సృష్టించడంతో పాటు దాన్ని సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే ప్రత్యేకంగా నిలిపిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. 2014లో తలసరి ఆదాయంలో 12వ స్థానంలో రాష్ట్రాన్ని 2023 నాటికి మొదటి స్థానానికి తీసుకొచ్చామన్నారు. ఇంజినీరింగ్ అద్భుతంగా చెప్పుకునే చైనాలోని త్రీ గార్జియస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరమని అన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద బహుళ ఎత్తిపోతల పథకం కాళేశ్వరంతో 80 మీటర్ల సముద్ర మట్టపు ఎత్తు నుంచి 600 మీటర్ల ఎత్తుకు నీళ్లను తీసుకునిపోయి ప్రతీ సీజన్ కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామన్నారు. కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామన్నారు.

కేసీఆర్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం దేశంలోనే తొలిసారి కోటి ఇండ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీరు అందించిందన్నారు. బీఆర్ఎస్ పారిశ్రామిక అనుకూల విధానాల కారణంగా గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఫేస్‌బుక్‌తోపాటు ప్రపంచంలోని ప్రఖ్యాత టెక్ కంపెనీలు అమెరికా తర్వాత అతిపెద్ద క్యాంపస్‌లను హైదరాబాదులో నెలకొల్పాయని చెప్పారు. తాము అధికారంలోకి రావడానికి ముందు 2014లో టెక్ పరిశ్రమలో మూడు లక్షల 23 వేల ఉద్యోగాలు మాత్రమే ఉండేవని, తాము అధికారం నుంచి దిగిపోయే నాటికి అవి పది లక్షలకు చేరాయన్నారు. 2014లో రూ.56 వేల కోట్లు ఉన్న ఐటీ ఎగుమతులు, 2023 నాటికి రూ.2లక్షల 41 వేల కోట్లకు చేరాయన్నారు. టీఎస్ ఐపాస్‌తో ఆన్‌లైన్‌లో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుంటే 15 రోజుల్లో వస్తాయన్నారు. ఒకవేళ రాకుంటే అనుమతులు వచ్చినట్టుగానే భావించి పరిశ్రమను ప్రారంభించుకోవచ్చన్నారు. టీఎస్ఐపాస్‌తో తమ హయాంలో 28 వేల పరిశ్రమలకు అనుమతులు ఇచ్చామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్‌గా ఎదిగిందన్నారు. ఇండియాలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రగతిశీల రాష్ట్రమైన తెలంగాణను అందుకే ఫస్ట్ చాయిస్‌గా ఎంచుకోవాలన్నారు.

# "జాబితా ఫైనల్ అయ్యింది".. ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి కీలక ప్రకటన..

మొదటి పేజీ తరువాయి



ఐటీడీఏ ప్రాంతంలో ఉండే నియోజక వర్గాలకు అదనంగా ఇస్తున్నామని వెల్లడించారు. 2 లక్షల 10 వేల ఇండ్లు అర్హుల జాబితా ఫైనల్ అయ్యిందని ప్రకటించారు. 24 వేల ఇండ్లు నిర్మాణం ప్రారంభం అయ్యిందని.. నిర్మాణానికి రూ. 130 కోట్లు చెల్లించామని తెలిపారు. పారదర్శకంగా అర్హుల ఎంపిక చేస్తున్నామని.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట కూడా సమాన స్థాయిలో ఇండ్లు కేటాయింపులు జరుగుతున్నాయన్నారు.

ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఇచ్చే జాబితాలో కూడా 40 శాతం.. అధికారులతో విచారించి ఇండ్లు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. కేటీఆర్ లాంటి వాళ్ళు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్ట్ ఇవ్వలేదన్నారు.. వాళ్ళనే ఎంపిక చేసుకోండి అని అన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నేపథ్యంలో ధరల నియంత్రణకు ఒకటి రెండు రోజుల్లో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేస్తామని, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పని చేస్తుందన్నారు. స్టీల్ రేటు ఏడాది క్రితం నుంచి ఎలా ఉందో అంచనా వేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్.. వరంగల్.. ఖమ్మం.. మహబూబ్ నగర్.. నల్గొండ జిల్లా కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ప్రభుత్వ స్థలంలో కబ్జాలో ఉన్న వాళ్లకు పట్టాలు ఇచ్చి ఇండ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

# 2004లోనే చంద్రబాబు చరిత్ర ముగిసింది: జగదీష్ రెడ్డి

మహానాడులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఖండించారు. 2004లోనే తెలంగాణలో చంద్రబాబు చరిత్ర ముగిసిపోయిందన్నారు. చంద్రబాబు వల్లే హైదరాబాద్ అభివృద్ధి జరిగింది అనడం హాస్యాస్పదం అని సెటైరికల్ కామెంట్స్ చేశారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తాజాగా మాట్లాడుతూ..'మహానాడులో చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం. టీడీపీ మహానాడులో తెలంగాణ ముచ్చటెందుకు?. 2004లోనే తెలంగాణలో చంద్రబాబు చరిత్ర ముగిసింది. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం 26వేలలోపే ఉంది. 2014 నుంచి ఆంధ్రలో చంద్రబాబు ఐదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. అన్ని రంగాలు అభివృద్ధిలో దూసుకుపోయాయి.

ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ నాడు తెలంగాణాలో 1.12 లక్షల తలసరి ఆదాయం ఉంటే.. కేసీఆర్ పాలనలో 3.70 లక్షలకు వచ్చింది. చంద్రబాబు.. నిజంగా మీ పరిపాలన గొప్పదే అయితే.. ఏపీ ఆదాయం ఎందుకు పెరగడం లేదు?. ఆంధ్రప్రదేశ్ మీద మీకు ప్రేమ లేదా?. ఎందుకు అభివృద్ధి చేయడం లేదు. ఎప్పటికైనా హైదరాబాద్‌కు రావాల్సిందే కాబట్టి ఆంధ్రను వాడుకుని వదిలేద్దామనుకుంటున్నావా?. చంద్రబాబు దీనికి సమాధానం చెప్పాలి' అని వ్యాఖ్యలు చేశారు.

# ఈటల బీజేపీలో ఉన్నా మనసు బీఆర్ఎస్ మీద ఉంది: మహేష్ కుమార్ గౌడ్

పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో కలిశారన్నారు. ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్ గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడుకున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలి? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వంద సార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రైక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు.

అనంతరం భారత్- పాక్ అంశపై స్పందించారు. పాక్ పై యుద్ధం సరిగా చేయక ట్రంప్ కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని%% సర్జికల్ స్ట్రిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు.

# దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానం..



రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేందుకు కాంగ్రెస్ విదేశీ అజెండాను మోస్తుందని విమర్శించారు. సీఎం శిఖండి రాజకీయాలు చేస్తున్నారని.. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదని తెలిపారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేంత వరకు కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని.. దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానమని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారని.. కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాకిస్థాన్ పాట పాడుతున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుందని.. దేశభద్రత, విదేశాంగ వ్యవహారాలను కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పాకిస్థాన్ కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవాలు తెలియకుండా కాంగ్రెస్ నేతలు తప్పుడు కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల తీరు చూస్తుంటే.. భారత జాతీయ కాంగ్రెస్‌ను.. కాస్తా పాకిస్థాన్ జాతీయ కాంగ్రెస్‌గా మార్చుకున్నట్లు ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. హస్తం పార్టీది ఎప్పుడూ పాకిస్థాన్ అనుకూల విధానమే అని.. తొలి ప్రధాని నెహ్రూ నుంచి కాంగ్రెస్ ది హిందూ వ్యతిరేక విధానమే అని ఆరోపించారు. పాకిస్థానుతో యుద్ధం చేసిన ఇందిరాగాంధీ పీఓకే-పాక్ ఆక్రమిత కశ్మీరును ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ చేసిన చారిత్రక తప్పిదాలను ప్రధాని మోడీ సరిదిద్దుతున్నారన్నారు. కశ్మీరు విషయంలో అమెరికా జోక్యం చేసుకుందని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని యుద్ధాన్ని ఆపమని పాకిస్థాన్ ప్రాధేయపడిందన్నారు. ఉగ్రవాదాన్నీ అంతమొందించేంత వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# అన్నదాతకు మోడి ప్రభుత్వం మద్దతు

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



మోత్కూర్,30 మే (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ మోత్కూర్ మండల అధ్యక్షుడు గుదె మధుసూదన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాటిమట్ల చౌరస్తాలో జిల్లా నాయకులు మరియు మోత్కూర్ మండల ఇన్చార్జి ఏనుగు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు పండించే 14 ఖరీఫ్ పంటలైన వరి ధాన్యానికి 69 రూపాయలు, జొన్నలకు రూ 328, సజ్జలకు రూ 150, రాగులకు రూ 590, వేరుశనగ రూ 480, మొక్కజొన్న రో 175, కందిపప్పు రూ 450, పెసర్లు రూ 86, మినుములకు 400, పొద్దు తిరుగుడు రూ 441, సోయాబీన్ రూ 436, కుసుమలు రూ 579, వలిసెలు రూ 820, పత్తి రూ 589, పెంచుతూ మద్దతు ధర ప్రకటించినందుకు గాను ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు అండెం సుధాకర్ రెడ్డి, భీముడి తిరుమలరెడ్డి, చింతల నర్సిరెడ్డి, ఇట్టబోయిన అంజయ్య, బండారి నరేష్, నల్ల పోగులు వెంకన్న, కడమంచి సైదులు, కడం కిరణ్, శ్రీధర్, నరేందర్, శ్రీకాంత్ మరియు రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మోత్కూర్,30 మే (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని ఇటీవల వివిధ అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) నిధుల కొరకు అప్లై చేయగా మంజూరైన 3,52,000/- మూడు లక్షల యాభై రెండు వేల 9 చెక్కులను ఈ రోజు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, మాజీ సర్పంచ్లు తండా సత్తయ్య, చేతరాసి వీరస్వామి,ఏఎంసీ డైరెక్టర్ ఎండీ. సమీర్, బుషిపాక నర్సింహ,టౌన్ కాంగ్రెస్ నాయకుడు కారుపోతుల వెంకన్న గౌడ్, మండల కాంగ్రెస్ కార్యదర్శి బత్తిని శేఖర్,ఓబీసీ విభాగం మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్,కెమిడి సైదులు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంట నాగేష్, ఎన్ఏస్యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,పల్లెర్ల వెంకన్న,బండి మధు మురారిశెట్టి శ్రీధర్,కాశమేని రవి, దేగయ్య,బుషిపాక భూపాల్, తదితరులు పాల్గొన్నారు

లబ్ధిదారుల వివరాలు: గంధమల్ల మల్లయ్య...50,000, అన్నేపు సత్యనారాయణ 30,500, బొల్లెపల్లి శ్రవణ్ కుమాం 29,000, పాదం కిరణ్ కుమాం 34500,ఓర్సురాకేష్ 60,000, పురుగులప్రవల్లిక 34,000,జంగా శివ 42,000,నల్లరవికుమార్ 60,000,అన్నేపు సత్యనారాయణ 12,000.

# ఫోటోగ్రాఫర్‌పై దాడిని ఖండిస్తూ మోత్కూర్ లో నిరసన

## దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని




మోత్కూర్,30 మే (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన జరిగిన మెడిపెల్లిలో ఫోటోగ్రాఫర్ల పై దాడిని ఖండిస్తూ శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల అధ్యక్షులు చీమల వీరస్వామి మాట్లాడుతూ పెళ్లిళ్లలో ఫొటోగ్రాఫర్లు తమ వృత్తి రీత్యా పని చేసుకుంటండగా కస్టమర్లకు సంబంధం లేకుండా ఇతర వ్యక్తులు మద్యం సేవించి వచ్చి మొబైల్ లో ఫొటోలు తీయాలని వాగ్వివాదానికి దిగుతూ అనుచిత వ్యాఖ్యలు చేయడం, భౌతిక దాడులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి దాడులు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ చేపురి అనిల్,జిక్కిగుండు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి లు పెండం మహేష్,పులకరం వేణు,అస్లాం, ఎడ్ల ప్రవీణ్,జట్టంగి ప్రవీణ్,పందుల ప్రవీణ్,బూడిద మహేష్ , సాయి, వహీద్,అరవింద్, తాండ్రల మహేష్,శేఖర చారి,తొంట మహేష్ ,కూరేళ్ల రమేష్,బన్నీ,వెంకీ,మజీద్,నితిన్, తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్దాల నాటి మంచినీటి కోనేరు



తాళ్లూరు,30 మే (క్రాంతి న్యూస్ ): ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం బొద్దికూరపాడు గ్రామంలో శతాబ్దాల చరిత్ర కలిగిన మంచినీటి కోనేరు శిథిలావస్థకు చేరిన సందర్భంలో ఇదే గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేసి శిథిలావస్థలో ఉన్న కోనేటిని పునర్నిర్మాణము చేయించడం జరిగింది. అంతవరకు బాగానే ఉంది కానీ దిగుడు బావి అయిన కోనేటిలోకి దిగేటటువంటి మెట్లు సరిచేసి, గేటు పెట్టకుండా , రక్షణ చర్యలు చేపట్టకుండా వదిలివేయడం వలన ప్రమాద భరితంగా తయారైంది. పైన చెరువులో నీరు ఉన్నందువలన కోనేరు లో నిండుగా నీరు ఉండి దిగేటటువంటి చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుంది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొని ప్రమాదం జరిగిన తర్వాత ఆలోచించే కంటే ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకొని దిగుడు కోనేరు మంచినీటి బావికి మెట్లు పునర్నిర్మించి గేట్లు ఏర్పాటు చేసి తగు రక్షణ చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నారు. అదేవిధంగా గ్రామానికి మంచి నీటిని సరఫరా చేసే ప్రమాద భరితంగా ఉన్న రౌండ్ బావికి కూడా రక్షణ చర్యలు ఏర్పాటు చేయవలసిందిగా కూటమి ప్రభుత్వ నాయకులను, అధికారులను, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ సచివాలయ సిబ్బందిని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# కిషోర్ బాలికల వేసవి శిక్షణ తరగతులు



కొనకంచి,30 మే (క్రాంతి న్యూస్ ): చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కొనకంచి గ్రామంలో చిలకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని శ్రీమతి లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో కిషోర్ బాలికల వేసవి శిక్షణ తరగతులు లో భాగంగా ఈరోజు ఆర్థిక అంశాల నిర్వహణ మరియు పొదుపు అనే అంశాలపై కిషోరి బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. డిసిపిఓ రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణతో మెలగవలెనని చెప్పారు. అలాగే విఎంబికే లు ఎస్ కే జహీదా, జి దయామని, వి జ్యోతి, మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన దగ్గర నుంచి ప్రతి ఒక్కరు స్వయం సహాయక సంఘాల్లో చేరి ఆర్థిక పరిపుష్టి పొందాలని తెలియజేశారు. యోగా ఆంధ్రాలో భాగంగా కిషోరి బాలికలకు యోగాసనాలు చేయించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కోలాటం కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ ఉషారాణి, ఎమ్మెస్ కే తేజోరమ, ఎమ్మెల్యే హెచ్ పి శ్రీ హరిత, ఆశాలు, అంగన్వాడి సిబ్బంది లక్ష్మి ,లక్ష్మి కుమారి, నాగరాజుకుమారి, నారాయణమ్మ, ఆయాలు మరియు కొనకంచి గ్రామంలోని కిషోర్ బాలికలందరూ పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసి పిట్ సెక్రెటరీ కొమురయ్య ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఐఎన్టీయూసి ఫిట్ సెక్రటరీ ఆధ్వర్యంలో ,ఏపీ ఏ ,ఏ ఎల్ పి ,కార్మికులు ఏకమై జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ఫిట్ సెక్రటరీ కొమురయ్య మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర ఐటీ అభివృద్ధికి శ్రీధర్ బాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది. సమర్థవంతమైన నాయకత్వంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న మీరు, భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో మరిన్ని విజయాలను సాధించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.అంతేగాక, ఆయన దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి కమిటీ నాయకులు, బ్రాంచ్ యూనియన్ ప్రతినిధులు, సీనియర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సి.ఐ.టి.యు 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




మోత్కూర్,30 మే (క్రాంతి న్యూస్): సి.ఐ.టి.యు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సి.ఐ.టి.యు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి సి.ఐ.టి.యు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ళ నరసింహ గాపాల్గొని మాట్లాడుతూ కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాల ద్వారా హక్కులను సాధించుకోవాలి అనే సిద్ధాంతంతొ సి.ఐ.టి.యు ఆవిర్భవించిందని, ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు నిత్యం కార్మికులతొ ఉంటూ, ప్రభుత్వలు ఏర్పాటు చేసే కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటాలు చేస్తూ పాలకులను ప్రశ్నిస్తుందని అన్నారు.అలాగే కేంద్ర లోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటి కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు ఎస్కే శ్రీను ,ఉపాధ్యక్షులు కందుకూరు నరసింహ , సహాయ కార్యదర్శి కూరేళ్ళ శ్రీశైలం , చామకూరి వెంకన్న , ట్రాలీ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు అనెపు శ్రీరాములు రేఖ, మల్లమ్మ,పద్మ, జీవిత, స్వప్న, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

## ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్

ఇల్లందకుంట,30 మే (క్రాంతి న్యూస్ ): రాష్ట్ర ఐటీ శాసనసభ



వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినం ఘనంగా ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరిపి, ఇల్లందకుంట మండల పక్షాన శ్రీధర్ బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఇల్లందకుంట మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుంచి నేటి వరకు వివిధ హోదాల్లో బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఘనత ఆయనదే అని అన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ స్పీకర్ మరణాంతరం వారి వారసత్వాన్ని అందిపుచ్చుకొని ప్రజానికానికి అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ విధమైన సమస్యలు,ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించే నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబుని కొనియాడారు. నేడు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విశేష కృషిచేసిన గొప్ప వ్యక్తి శ్రీధర్ బాబుని, ముఖ్యంగా మానిఫెస్టో ఛైర్మన్గా తెలంగాణ అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవం ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రాష్ట్రాన్ని, ప్రజలను అభివృద్ధి వైపు నడిపించేందుకు మానిఫెస్టో తయారు చేసి అందించిన ఘనత దుద్దిళ్ల శ్రీధర్ బాబుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, మీస రాజయ్య, మ్యాదడ తిరుపతిరెడ్డి, బండి మల్లయ్య, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, భోగం సాయిరాం, మర్రి వీరారెడ్డి, ఆకుల రాము, బొమ్మ శ్రీనివాస్, రెడ్డి సారంగం, భోగం చిరంజీవి, మారపెల్లి వేణు, నారపల్లి వంశీ, మారపల్లి రమేష్, సరిగొమ్ముల సదానందం, రేణుకుంట్ల రవీందర్, తాడే దిలీప్, మనసాని రవి, తోట రాజు, మురహరి రాజు, మూడెడ్ల రమేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



KR TV క్రాంతి

# ఆంధ్రప్రదేశ్

epaper.krtvnews.com


## మహానాడులో నందమూరి ఫ్యామిలీ లేదు'.. మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు



ఏపీ,30 మే( క్రాంతి న్యూస్ ):కడప జిల్లాలో మూడు రోజులు జరిగిన టీడీపీ మహానాడు పై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కడపలో మహానాడు పెట్టడం వల్ల తమకు బలం ఉందని నిరూపించే ప్రయత్నం చేశారని అంబటి రాంబాబు ఆరోపించారు. ఈ మూడు రోజుల మహానాడు కార్యక్రమంలో తాము అధికారంలోకి వచ్చి ఏం చేశారో మాత్రం చెప్పలేదని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల పై మాట్లాడలేదు. ప్రజలకు ఇస్తామన్న సంక్షేమ పథకాల్లో ఏది ఎప్పుడు అమలు చేస్తారో కూడా చెప్పలేకపోయారని మాజీ మంత్రి అంబటి దుయ్యబట్టారు.

అధికారంలో లేనప్పుడు సీనియర్ ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి అంటారు. ఇప్పుడు ఎన్డీయే కూటమిలో కీలకంగా ఉన్నారు. వారు ఎన్టీఆర్‌కు భారతరత్న పై ప్రతిపాదన చేయొచ్చు కదా అన్నారు. మహానాడు కార్యక్రమం అంతా ఓ డ్రామ. అందులో ఆర్టిస్టులను తీసుకొచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. టీడీపీ మహానాడులో నందమూరి ఫ్యామిలీ లేదు అన్నారు. మహానాడు వేదిక పై నందమూరి వంశంలోని ఒక్కరు కూడా కనిపించలేదని పేర్కొన్నారు. దీంతో ఈ కార్యక్రమం కాస్త నారావారి మహానాడులా మారిపోయిందని ఎద్దేవా చేశారు. అనుభవం లేకుండా నారా లోకేష్ మాట్లాడుతున్నారని చెప్పారు. అన్యాయంగా మా కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు.

## పారిశ్రామికవేత్తల ద్వారానే సంపద సృష్టి సాధ్యం: సీఎం చంద్రబాబు



ఢిల్లీ ,30 మే( క్రాంతి న్యూస్ ):సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను వివరించారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు.

మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం

"ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం.

అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చాను" అని చంద్రబాబు వివరించారు.

## శ్రీవారి సేవలో దేవాదాయ శాఖ మంత్రి..

తిరుమల ,30 మే( క్రాంతి న్యూస్ ): తిరుమల శ్రీవారిని శుక్రవారం ప్రముఖులు దర్శించుకున్నారు. జాతీయ అధ్యక్షుడిగా మరొక మారు ఎన్నికైన నారా చంద్రబాబు నాయుడికి స్వామి ఆశీస్సులు దివ్యంగా ఉండాలని స్వామిని ప్రార్థించినట్లు ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి మరి కొందరు టీడీపీ నేతలు తిరుమల వెంకన్న సేవలో పాల్గొని స్వామి ఆశీస్సులు అందుకున్నారు. శుక్రవారం ఉదయం నైవేద్య విరామ సమయంలో స్వామివారిని దర్శించుకున్న వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు.



దర్శనం అనంతరం ఆలయ రంగనాయక మండపంలో అర్చకులు వారికి వేద ఆశీర్వచనం చేయగా అధికారులు స్వామి శేష వస్త్రం తో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. దేవుని గడపలో టీడీపీ ఆధ్వర్యంలో ఒక మహా పసుపు పండుగ జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం స్వామి ఆశీస్సులు అద్భుతంగా జరిగిందని తెలిపారు. రాష్ట్ర యువత బాగుండే విధంగా ప్రపంచ దేశాల్లో ఉన్న సాంకేతికతను మన రాష్ట్రానికి అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

## భయ్యా సన్నీయాదవ్ అరెస్ట్‌పై స్పందించిన ప్రపంచ యాత్రికుడు!

క్రాంతి న్యూస్: బైక్ రైడర్, యూట్యూబర్ భయ్యా సన్నీయాదవ్‌ను ఎన్ఐఏ అధికారులు చెన్నై ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. సన్నీయాదవ్ అరెస్ట్ పై మరో యూట్యూబర్ ప్రపంచ యాత్రికుడు అన్వేష్ స్పందించి కీలక వాఖ్యలు చేశాడు. భయ్యా సన్నీయాదవ్ పాకిస్థాన్ వెళ్లి వచ్చిన తరవాత ఏప్రిల్ 10వ తేదీన పహెల్గామ్ ఎటాక్ జరిగిందన్నారు. ఇదే కేసులో జ్యోతి మల్హోత్రాను కూడా అరెస్ట్ చేశారని చెప్పారు. ఆ సమయంలో పాకిస్థాన్ వెళ్లొచ్చిన అందరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారని, జ్యోతి మల్హోత్రా స్పైగా మారినట్టు విచారణలో నిర్ధారణ అయ్యిందని చెప్పారు. పహెల్గామ్ ఎటాక్ తరవాత వ్యూస్ ఎక్కువ వస్తాయని పాకిస్థాన్ వీడియోలు అప్లోడ్ చేశాడన్నారు.




పాకిస్థాన్ మన శతృదేశం అని భయ్యా సన్నీయాదవ్ ఆ దేశాన్ని చూపించడం కల అని చెప్పుకుంటున్నాడని మండిపడ్డారు. భన్నీ సన్నీయాదవ్‌కు దేశం ఏం అయిపోయినా పర్వాలేదని డబ్బులు వస్తే చాలని అన్నాడు. సన్నీయాదవ్‌కు ఆరు అంతస్తుల ఇల్లు ఉందని, జాగ్వార్ కారుతో పాటూ కాస్ట్లీ బైకులు ఉన్నాయని చెప్పాడు. ఆ డబ్బు ఎక్కడ నుండి వచ్చిందని ఎన్ఐఏ ప్రశ్నిస్తుందని అన్వేష్ తెలిపాడు. సన్నీయాదవ్ డబ్బంతా ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ ద్వారానే సంపాదించాడని చెప్పాడు.

సన్నీయాదవ్ రెండు నెలల పాటు పాకిస్థాన్‌లో ఉన్నాడని, నిషేధిత ప్రదేశాల్లో తిరిగాడని చెప్పాడు. అతడు స్పైగా పనిచేస్తున్నాడా లేదా అనేది విచారణలో తేలుతుందని అన్నాడు. డబ్బుల కోసమే పాకిస్థాన్ వీడియోలు అప్లోడ్ చేశాడని తెలిపాడు. 5 నెలల క్రితం పాకిస్థాన్ వెళ్లడానికి భారత యూట్యూబర్లకు అవకాశాలు వచ్చాయని ఇదివరకు అవకాశం లేదని చెప్పాడు. పాక్ ఆర్థికంగా చితికిపోయిన తరవాతనే భారత యూట్యూబర్లకు అనుమతి ఇచ్చిందని అన్నారు. తనకు అవకాశం ఉన్నా వెళ్లలేదని, శత్రుదేశం కాబట్టే వెళ్లలేదని చెప్పారు. అజర్ బైజాన్ వెళ్లినా కూడా ఆ దేశ వీడియోలు డిలీట్ చేశానని చెప్పారు. పాకిస్థాన్‌తో యుద్దం సమయంలో ఆ దేశానికి సపోర్ట్ చేసినందుకే టర్కీ, అజర్ బైజాన్ వీడియోలు డిలీట్ చేసినట్టు చెప్పారు. ఏదేమైనా భయ్యా సన్నీయాదవ్ సురక్షితంగా బయటకు రావాలన్నారు. వ్యూస్ వస్తున్నాయని పాకిస్థాన్ వీసాలు రాగానే యూట్యూబర్లు వెళ్లొద్దని హెచ్చరించారు.

## రామనారాయణం లో 'యోగాంధ్ర'



విజయనగరం,30 మే( క్రాంతి న్యూస్ ): విజయనగరం పట్టణానికి సమీపంలోని రామనారాయణం ఆధ్యాత్మిక క్షేత్రంలో 'యోగాంధ్ర' నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జేసీ ఎస్ సేతుమాధవన్ పాల్గొన్నారు. 15 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రామనారాయణం ప్రాంగణంలో రామధనుస్సు ఆకారంలో 1500 మందితో యోగాసనాల ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు.. డీలర్లు సిద్ధం కావాలి: మంత్రి నాదెండ్ల

విజయవాడ,30 మే( క్రాంతి న్యూస్ ): ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలో కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణీకి సిద్ధం కావాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలని కోరారు. గతంలో కార్డుదారుల కుటుంబాలకు కుటుంబ పెద్దలా ఉన్న రేషన్ డీలర్లు అదే విధంగా ఇప్పుడు కూడా



మనసుపెట్టి పనిచేసి లబ్ధిదారులకు గౌరవంగా సేవలందించాలన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన తూకంతో సరకులు పంపిణీ చేయటం, ధరలు, స్టాక్ బోర్డ్, పోస్టర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరకుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీలోపే దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు చొరవ చూపాలని మంత్రి సూచించారు. వాట్సప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం వల్ల కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు ఎదురైనాసరే కార్డుదారులకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ-పోస్, వేయింగ్ మిషన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు.

## 'ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే'.. ప్రజా సంఘాల ఆరోపణ

బాపట్ల,30 మే( క్రాంతి న్యూస్ ): అటవీ ఖనిజ సంపదను విదేశీ కంపెనీలకు దోచి పెట్టడం కోసం దేశ పౌరులను కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా హత్యలు చేస్తోందని అందులో భాగమే సజ్జా వెంకట నాగేశ్వరరావు హత్య చేయబడ్డారని అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు బొప్పూడి అంజమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం చీరాల మండలం జాండ్రపేట గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణమండపం ప్రాంగణంలో కుటుంబ సభ్యులు, అమరుల బంధుమిత్రుల సంఘం ఆధ్వర్యంలో వెంకట నాగేశ్వరరావు సంస్మరణ సభ నిర్వహించారు.

అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు అంజమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నాగేశ్వరరావు సోదరుడు సజ్జా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మా సోదరుడు విద్యాభ్యాసం చేస్తూనే రాడికల్ ఉద్యమం పట్ల ఆకర్షితులై ప్రజల కోసం ఉద్యమంలోకి వెళ్లిపోయాడని తెలిపారు. ఊపిరి ఉన్నంతవరకు ప్రజల కోసం పోరాడి ప్రాణత్యాగం చేశాడని అందుకు తోబుట్టువులుగా గర్వపడుతున్నామని తెలిపారు.

ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు కొండా రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాది కోట్ల విలువైన అటవీ ఖనిజ సంపదలను నిరంతరం కాపాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసీలను వారికి మద్దతిస్తున్న మావోయిస్టులను ఎదురు కాల్పులు పేరుతో హత్యలు చేస్తూ కగార్ ఆపరేషన్ పేరుతో




దేశంలో మారణకాండకు తెరలేపిందన్నారు.

పౌర హక్కుల సంఘం చిలుకా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఒక ప్రక్క శత్రు దేశంతో చర్చలు జరుగుతూనే మరోవైపు దేశ సంపదలను దోచుకోవడానికి అడ్డుగా నిలిచిన దేశ పౌరులను వేటాడి చంపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాడ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు పేరుతో మావోయిస్టు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు, సజ్జా వెంకట నాగేశ్వరరావు, లలిత, విజయలక్ష్మి, రాకేష్ తోసహా 28 మందిని పైశాచికంగా హత్య చేసిన అనంతరం కేంద్ర ప్రభుత్వం 1,27,000 చెట్లు తొలగించడానికి పర్యావరణ అనుమతులు మంజూరు చేయడం అందులో భాగమేనని ఆయన పేర్కొన్నారు.

## ఫిట్ సెక్రటరీ శంకర్ దయాల్ శర్మ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందుతున్న కందికట్ల సమ్మయ్యను సన్మానించిన ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్మికులు




ఏ ఎల్ పి గనిలో ఆర్ హెచ్ ఆపరేటర్ గా పనిచేయుచున్న కందగట్ల సమ్మయ్య పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఎస్సి ఎస్టి వెల్ఫర్ అసోసియేషన్ వారు సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ నాయకులు శంకర్ దయాల్ శర్మ బండి భాస్కర్ రాజు గోష్క అశోక్ కలువల విజయ్ బండారి లింగయ్య సర్వనంతేజ్ రమేష్ ప్రేమ్ కుమార్ నాగేందర్ మరియు సోషల్మీడియా ఆర్గనైజేషన్ సెక్రటరీ కాంపల్లి రాజేష్ కుమార్ సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మయ్య శేష జీవితం సుఖ సంతోషాలతో గడవాలని కోరుకుంటున్నారు

## అమెరికా పర్యటనలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి గండ్ర వెంకటరమణ రెడ్డి,పెద్ది సుదర్శన్ రెడ్డి



పరకాల,30 మే (క్రాంతి న్యూస్ ): అమెరికాలో పెద్ద నగరాల్లో ఒకటైన హ్యూస్టన్ నగరంలోని అష్టలక్ష్మి,శారదాంబ మరియు షిరిడీ సాయి జలారాం దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా టెక్సాస్ లోని రిచ్మండ్ ప్రాంతంలో ఉన్న శారదా పీఠాన్ని మాజీ ఎమ్మెల్యేల బృందం సందర్శించారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులపై ఫీజు భారం వద్దు: ప్రభుత్వానికి విజ్ఞప్తి

### పిడిఎస్యూ రాష్ట్ర కమిటీ డిమాండ్




హైదరాబాద్,30 మే (క్రాంతి న్యూస్ ): ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డికి వినతి పత్రం. కాంపాటి పృథ్వీ రాష్ట్ర అధ్యక్షులు యస్.అనిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగంచారు. పి డి యస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కర్కగణేష్, వెంకటేష్ రాష్ట్ర నాయకులు నాగరాజు, అంగిడి కుమార్,అశూర్, హరీష్ పి డి యస్ యూ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా నాయకులు నవీన్, సాయి ప్రశాంత్,అనిల్,పవన్, చెన్నకేశవులు,అభిరామ్, రామ్ రెడ్డి శ్రీనివాస్, రత్న శేఖర్, అశ్విని,ఝాన్సీ, క్లారా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతోనే ప్రతి ఒక్కరికీ న్యాయం మంత్రి కొండా సురేఖ

### వరంగల్ లో ప్రజా సమస్యలు పరిష్కరించిన మంత్రి



మొగుళ్లపల్లి,30 మే (క్రాంతి న్యూస్ ): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, బడుగు, బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం ఆమె హన్మకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వివిధ వర్గాల ప్రజలు హన్మకొండలోని తమ నివాసానికి చేరుకొని సమస్యలు మంత్రి సురేఖకి విన్నవించారు. ప్రతి సమస్య వింటూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ మంత్రి సురేఖ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ..ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ..పేదల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నిరుపేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తూ పాలన సాగిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల ముందుకు సాగుతున్నాయని తెలిపారు.

## నేడు కొర్కిశాలలో పౌర హక్కుల దినోత్సవం తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి




మొగుళ్లపల్లి,30 మే (క్రాంతి న్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారత పౌరుల హక్కులను కాపాడేందుకు భారత రాజ్యాంగంలో 1955లో సివిల్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ డే అనే చట్టం వచ్చిందని, భారత రాజ్యాంగం రాసినప్పుడు ఈ చట్టం ముందు అందరూ సమానులేనని, ప్రతి పౌరుడి హక్కులను కాపాడుట ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. కాబట్టి గ్రామంలోని ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను తెలిపాలని ఆమె కోరారు. తద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన పరకాల అవుట్ డోర్ అధ్యక్షులు కనుకుంట్ల కృష్ణ

### ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆర్గనైజర్ కోడెపాక భాస్కర్

పరకాల,30 మే (క్రాంతి న్యూస్ ): నడి కూడా మండలం వెంకటేశ్వర్ల గ్రామం పెగడ రమేష్ రోజా దంపతుల కూతురు, వర్షిని నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ, కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్గనైజర్ కోడెపాక భాస్కర్ పరకాల నడి కూడా ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు కలకుంట్ల కృష్ణ కార్యదర్శి రాజు కొండ సతీష్ పిట్ట తిరుపతి కొమ్మ అఖిల్ డిజైనర్ ల్యాబ్ సుమన్ ప్రభాకర్ రాజేందర్ వాక్య మధు తదితరులు పాల్గొన్నారు



## ప్రధమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

### మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి



పరకాల,30 మే (క్రాంతి న్యూస్ ): పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భోగం కమల భర్త భోగం వెంకటనర్సయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో వెంకటనర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కురి దేవేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ దాసరి బిక్షపతి, వైద్యుల రాజిరెడ్డి, బుడిమే రాజయ్య, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, నల్లెల్ల కుమారస్వామి, ఎండి రంజాన్, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, లక్కం శంకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ



మంథని,30 మే (క్రాంతి న్యూస్ ): తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మంథని పట్టణం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి, డివిజన్ చైర్మన్ ముస్త్రాల దామోదర్, పట్టణ సంఘం గౌరవ అధ్యక్షులు ఒల్లాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శెట్టి రమేష్, కోశాధికారి రావికంటి మనోహర్, ఆలయ చైర్మన్ కొత్త శ్రీనివాస్, రావికంటి సదానందం, వోల్లాల నాగరాజు, రాచర్ల నాగరాజు, కొమురవెల్లి సత్యనారాయణ, రావికంటి చంద్రమౌళి, మేఘశ్యామ్, కొంచెం వెంకటేశ్వర్లు, కొమురవెల్లి రాజు, ఎల్లంకి కేదారి, ఎల్లంకి ప్రభాకర్ అధిక సంఖ్యలో వైశ్యులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాలో విషాదం.. ఈతకెళ్లి చిన్నారులు మృతి



చిత్తూరు ,30 మే( క్రాంతి న్యూస్ ): సరదాగా చెరువులో ఈతకు వెళ్లిన ఇద్దరు చిన్నారులు మృత్యు ఒడికి చేరిన విషాద ఘటన చిత్తూరు జిల్లాలో చోటుచేసుకుంది. యాదమరి మండలం కొయ్యూరు వద్ద ఉన్న కొత్త చెరువులో ఈతకు వెళ్లిన ఇద్దరు చిన్నారులు ప్రమాద వశాత్తు చెరువులో మునిగి మృతి చెందారు. మృతులు తుమ్మెదపాలేనికి చెందిన సిద్ధు (11), సోమిరెడ్డిపల్లికి చెందిన అభిలేశ్ (13)గా గుర్తించారు. చిన్నారుల మరణవార్త తెలిసి అక్కడికి చేరుకున్న తల్లిదండ్రులు గుండెలవిసేలా రోధించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, చిన్నారుల మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు



రాజన్న సిరిసిల్ల,30 మే (క్రాంతి న్యూస్ ): జిల్లాలో జూన్ 2న నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పరేడ్ గ్రౌండ్ లో జరుగుతాయని జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు ,సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి జెండా ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ. రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు.వేడుకల వద్ద వైద్య బృందాలచే వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు కలెక్టరేట్ ఏ ఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## పరకాలలో ఫెర్టిలైజర్ షాప్స్ తనిఖీలు



పరకాల,30 మే (క్రాంతి న్యూస్ ): పరకాల పట్టణంలో పరకాల ఏసిపి సతీష్ బాబు ఆధ్వర్యంలో పరకాల పరకాల సిఐ క్రాంతి కుమార్ పరకాల అగ్రికల్చర్ ఏవో శ్రీనివాస్ తో కలిసి పరకాల పట్టణంలోని విత్తనాల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల ఏసిపి సతీష్ బాబు విత్తన షాప్ యజమానులతో విత్తన విక్రయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరు కూడా నకిలీ విత్తనాలను అమ్మ వద్దని, బిల్లు లేకుండా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని. ఎవరి వద్దనైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు నిర్ధారణ అయితే పీడీ యాక్ట్ కేసు బుక్ చేస్తామని వారికి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏవో శ్రీనివాస్ వివిధ రకాలైన కంపెనీలకి సంబంధించిన విత్తనాల ప్యాకెట్లను తనకి చేయడం జరిగింది. నకిలీ విత్తనాలను నివారించి మార్కెట్లో నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని సూచించారు.



# నువ్వుల లడ్డూను రోజు తింటే ఎన్ని ప్రయోజనాలో ..

హెల్త్ న్యూస్ ,30 మే( క్రాంతి న్యూస్ ): సాయంత్రం అయిందంటే చాలు, చాలా మంది అనేక రకాల తినుబండారాలు లేదా నూనె పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్ వంటివి తినేందుకు ఎక్కువ ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే అలాంటివి తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. అందువల్ల మనం తినే స్నాక్స్ కూడా ఆరోగ్యవంతమైనవి అయి ఉండాలి. పూర్వ కాలంలో మన వాళ్లు అనేక రకాల తినుబండారాలను చేసి తినేవారు. వాటిల్లో నువ్వుల లడ్డూలు కూడా ఒకటి. వీటినే నువ్వుల ఉండలు అని కూడా అంటారు. ఆధునీకరణ పుణ్యమా అని ఇలాంటి తినుబండారాలను చాలా మంది తినడం మానేశారు. కానీ ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందించడమే కాదు, శక్తిని, పోషణను కూడా ఇస్తాయి. ఈ క్రమంలోనే రోజుకు ఒక నువ్వుల లడ్డూను తప్పనిసరిగా తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు.

**పోషకాలకు నిలయం..**

నువ్వుల లడ్డూలను పోషకాలకు గనిగా చెబుతారు. ఈ లడ్డూలలో క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవే కాకుండా ప్రోటీన్లు, ఫైబర్, విటమిన్లు బి1, బి3, బి6, ఫోలేట్ సైతం ఈ లడ్డూల్లో అధికంగా ఉంటాయి. నువ్వుల లడ్డూల్లో వాడే ప్రధాన పదార్థాల్లో ఒకటి బెల్లం. ఇది సహజసిద్ధమైన తీపి పదార్థంగా పనిచేస్తుంది. ఇందులో ఐరన్, పొటాషియం, మెగ్నిషియం, కొన్ని రకాల బి విటమిన్లు ఉంటాయి. బెల్లాన్ని చాలా మంది చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తారు. అందువల్ల బెల్లంతో తయారు చేసిన నువ్వుల లడ్డూలను తింటే అనేక పోషకాలను పొందవచ్చు. ఇవి మనకు రోగాలు రాకుండా చూస్తాయి. శక్తిని అందిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. కఫం కరిగిపోతుంది.

**శక్తికి, ఎముకల దృఢత్వానికి..**

నువ్వుల్లో ఉండే బెల్లం కారణంగా ఇందులో ఉండే సహజసిద్ధమైన చక్కెరలు మన శరీరానికి తక్షణమే శక్తిని అందిస్తాయి. నువ్వుల లడ్డూను ఒకటి తింటే చాలు అలసిన శరీరం తక్షణమే




శక్తిని పొందుతుంది. శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారు ఒక్క లడ్డూను తింటే త్వరగా శక్తి లభిస్తుంది. కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. మళ్లీ పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. అలాగే నీరసం, అలసట తగ్గిపోతాయి. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నువ్వులలో క్యాల్షియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు ఉన్నవారు రోజుకు ఒక నువ్వుల లడ్డూను తింటే త్వరగా కోలుకుంటారు. ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. ఎముకలు బలంగా మారుతాయి.

**గుండె జబ్బులు రాకుండా..**

నువ్వులలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు వీటిల్లో అధికంగా ఉంటాయి. ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు కూడా నువ్వుల్లో ఉంటాయి. అందువల్ల నువ్వులతో తయారు చేసిన లడ్డూలను తింటే మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నువ్వుల లడ్డూలను తింటే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా నువ్వుల లడ్డూలను పిల్లలు, పెద్దలు రోజుకు ఒకటి తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు.

# పొద్దున లేవగానే ఒళ్ళు నొప్పులు బాధిస్తున్నాయా..?

హెల్త్ న్యూస్ ,30 మే( క్రాంతి న్యూస్ ):ఉదయం ఆరోగ్యంగా లేచి పనులు ప్రారంభించగలిగితే రోజు బాగా సాగుతుంది. కానీ ఉదయం నొప్పితో లేస్తే మనసు



బాగుండదు. ఉదయం వచ్చే శరీర నొప్పి చిన్నదిగా అనిపించినా.. అది రోజంతా ప్రభావం చూపుతుంది. చాలా మంది ఉదయం శరీరం నొప్పిగా ఉందని ఫిర్యాదు చేస్తారు. అయితే ఎందుకు నొప్పిగా ఉందో వారికి స్పష్టంగా తెలియదు. ఈ సమస్యను గమనించకపోతే అది మరింత పెరిగే అవకాశం ఉంది.

రాత్రిపూట కొంత మంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతారు. ఇది ఆక్సిజన్ లోపానికి దారి తీస్తుంది. నిద్రలో శరీరానికి సరిపడా ఆక్సిజన్ లభించకపోతే ఉదయం లేచిన వెంటనే శరీర నొప్పి వస్తుంది. దీని వల్ల ఒళ్లంతా అలసటగా, బలహీనంగా అనిపించవచ్చు. ఇది గమనించాల్సిన ముఖ్యమైన కారణం.

మనం పడుకునే పరుపు కూడా శరీర నొప్పికి ప్రధాన కారణం కావొచ్చు. పరుపు చాలా పాతదిగా లేదా గట్టిగా ఉంటే.. అది శరీరానికి సరైన సపోర్ట్ ఇవ్వదు. దీని వల్ల నిద్రపోతున్నప్పుడు శరీర భాగాలపై ఒత్తిడి పడుతుంది. అలాంటి పరుపుపై పడుకుంటే ఉదయం లేవగానే నొప్పి వస్తుంది. పరుపు మార్చే వరకు ఈ సమస్య అలాగే ఉంటుంది.

ప్రతి ఒక్కరి నిద్రపోయే పద్ధతి వేరుగా ఉంటుంది. కొంతమంది తల ఎత్తి పడుకుంటే, మరికొంతమంది ఒక పక్కకు తిరిగి పడుకుంటారు. ఈ స్థితులలో శరీరం సరిగ్గా విశ్రాంతి తీసుకోలేకపోవడం వల్ల కొన్ని భాగాల్లో నొప్పి రావొచ్చు. మీ నిద్రపోయే పద్ధతిని మార్చుకోవడం వల్ల ఈ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు.

ముఖ్యంగా వయస్సు పెరుగుతున్న కొద్దీ శరీర భాగాల్లో మార్పులు జరుగుతాయి. కీళ్లలో తేమ తగ్గిపోవడం, చిన్న వయస్సులోనూ వ్యాయామం లేకపోవడం వంటి కారణాలతో కూడా నొప్పి వస్తుంది. శరీరానికి సరిపడా జాగ్రత్తలు తీసుకోకపోతే రోజూ ఉదయాన్నే నొప్పితో లేచే పరిస్థితి ఏర్పడుతుంది.

ఈ సమస్యలు సాధారణంగా కనిపించే విషయాలు. కానీ ఏ సమస్య అయినా ఎక్కువ రోజులు ఉంటే తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి. ఇంట్లో తీసుకునే చిన్న జాగ్రత్తలు ఉపశమనం ఇస్తాయి కానీ శాశ్వత పరిష్కారం కావాలంటే నిపుణుడి సూచన తప్పనిసరి.

# స్నానం చేసిన వెంటనే నీరసంగా అనిపిస్తుందా?

హెల్త్ న్యూస్ ,30 మే( క్రాంతి న్యూస్ ): సాధారణంగా కొన్ని ముందస్తు అనారోగ్య సంకేతాలను మన శరీరం ఎల్లప్పుడూ మనల్ని అలర్ట్ చేస్తూ ఉంటుంది. వాటిని అర్థం చేసుకుని సకాలంలో స్పందిస్తే పెద్ద ప్రమాదాల నుంచి బయటపడొచ్చు. కానీ మనం ఆ సంకేతాలను ఎంత బాగా అర్థం చేసుకున్నామో లేదా వాటికి ఎలాంటి పరిష్కారాలను కనుగొంటామో అనేది కూడా చాలా ముఖ్యం. కాబట్టి శరీరం మనకు ఇచ్చే కొన్ని సంకేతాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదు. ముఖ్యంగా స్నానం చేసిన తర్వాత కొందరికి అలసటగా అనిపిస్తుంది. ఇది కూడా అనారోగ్యానికి సంబంధించి శరీరం ఇచ్చే సంకేతాలలో ఒకటి. చాలా మందికి ఈ రకమైన సమస్య ఉండవచ్చు. మరి స్నానం చేసిన తర్వాత అలసిపోయినట్లు అనిపిస్తే దానికి కారణం ఏమిటి? శరీర రోగ నిరూపణ ఎలా ఉంటుంది? ఇది జరగకుండా నిరోధించడానికి ఏమి చేయాలో ఇక్కడ తెలుసుకుందాం..

కొంతమంది అలసిపోయినప్పుడు స్నానం చేస్తారు. దీనివల్ల శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. కానీ కొంతమందికి స్నానం చేసిన తర్వాత అలసిపోయినట్లు అనిపిస్తుంది. కాబట్టి ఇలా జరగడానికి కారణం జరగడం సాధారణం కాదు. దీనికి ఓ ప్రత్యేక కారణం ఉంది. ఇది కూడా శరీరం మీకు ఇస్తున్న ఓ హెచ్చరిక. కానీ ఇలా పదేపదే జరిగితే భయపడాల్సిన అవసరం లేదు. బదులుగా కొన్ని సాధారణ పద్ధతులను అవలంబించడం



ద్వారా ఈ రకమైన సమస్యను నివారించవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

అలసటను నివారించడానికి ఏం చేయాలి?

చాలా మందికి స్నానం చేసిన వెంటనే అలసిపోయినట్లు నీరసించి పోతుంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. కాబట్టి ఈ సమస్య మీకూ ఉంటే స్నానం చేసే ముందు ఒక గ్లాసు నీరు త్రాగడం అలవాటు చేసుకోవాలి. ఇది రక్తపోటును సాధారణంగా ఉంచడానికి సహాయపడుతుంది. అలాగే చాలా వేడి లేదా చాలా చల్లటి నీటిలో స్నానం చేయకూడదు. ఇలా చేయడం వల్ల కూడా స్నానం చేసిన తర్వాత అలసటను నివారించవచ్చు.

# ప్రధాని మోదీని కలిసిన 14 ఏళ్ల ఐపీఎల్ స్టార్




స్పోర్ట్స్ న్యూస్ ,30 మే( క్రాంతి న్యూస్ ): 14 ఏళ్లకే ఐపీఎల్ అరంగేట్రం, ఆడిన మూడో మ్యాచ్‌లోనే మెరుపు సెంచరీతో దుమ్మురేపిన వైభవ్ సూర్యవన్షీ తాజాగా ప్రధాని మోదీని కలిశాడు. బిహార్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీని పాట్నా ఎయిర్ పోర్ట్‌లో తల్లిదండ్రులతో వెళ్లి కలిశాడు వైభవ్. క్రికెట్‌నే కెరీర్‌గా మల్చుకొని.. అతి చిన్న వయసులో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన వైభవ్ పేరు ప్రపంచ వ్యాప్తంగా మారుమోగిపోయింది. పైగా ఐపీఎల్‌లో అత్యంత వేగంగా కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా వైభవ్ చరిత్ర సృష్టించాడు. టీమిండియాకు ఆడి దేశానికి ప్రాతినిధ్యం వహించడమే కలగా ముందుకు సాగుతున్న వైభవ్‌ను ప్రధాని మోదీ అభినందించారు.

యంగ్ క్రికెటింగ్ సెన్సేషన్ అంటూ వైభవ్‌ను ప్రశంసించారు. అలాగే వైభవ్‌తో కలిసి ఫొటోలను కూడా ప్రధాని మోదీ వ్యక్తిగత ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ చేయడం విశేషం. “పాట్నా విమానాశ్రయంలో యువ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవన్షీ, అతని కుటుంబ సభ్యులను కలిశాను. అతని క్రికెట్ నైపుణాలను దేశవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారు! అతని భవిష్యత్ ప్రయత్నాలకు నా శుభాకాంక్షలు” అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. వైభవ్ ఐపీఎల్ కెరీర్ విషయానికి వస్తే.. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన సూర్యవన్షీ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. కేవలం ఏడు మ్యాచ్‌ల్లోనే ఈ టీనేజర్ 252 పరుగులు చేశాడు.

# క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ




స్పోర్ట్స్ న్యూస్ ,30 మే( క్రాంతి న్యూస్ ): సింగపూర్ ఓపెన్‌లో భారత స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్ పోరులో సాత్విక్, చిరాగ్ ద్వయం 19-21, 21-16, 21-19తో ఏడోసీడ్ సాబర్ కర్యమన్, రెజా పాహ్లెవి(ఇండోనేషియా)పై అద్భుత విజయం సాధించింది. గంటా 14 నిమిషాల పాటు సాగిన పోరులో తొలి గేమ్‌ను చేజార్చుకున్న సాత్విక్, చిరాగ్ పుంజుకుని పోటీలోకి వచ్చారు.

కండ్లు చెదిరే స్మాష్‌లకు తోడు నెట్‌గేమ్‌తో ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించిన మన జోడీ వరుస గేముల్లో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరో సింగిల్స్‌లో ప్రణయ్ 16-21, 14-21తో పొపోవ్(ఫ్రాన్స్) చేతిలో ఓడాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో పీవీ సింధు 9-21, 21-18, 16-21తో చెన్ యుఫీ(చైనా) చేతిలో ఓడి నిష్క్రమించింది. మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్ ద్వయంతో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్‌కపూర్, రుత్వికా శివానీ జంట పోరాటం ముగిసింది.

# నార్వే చెస్ టోర్నీ.. గుకేశ్‌కు తొలి విజయం

స్పోర్ట్స్ న్యూస్ ,30 మే( క్రాంతి న్యూస్ ): వరల్డ్ చెస్ చాంపియన్, భారత గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ తన 19వ పుట్టిన రోజున కీలక గెలుపును తనకు తాను బహుమతిగా ఇచ్చుకున్నాడు. నార్వే చెస్ టోర్నమెంట్ తొలి రెండు రౌండ్‌లలో పరాజయం చవిచూసిన అతను మూడో రౌండ్‌లో గెలుపు నమోదు చేశాడు. హికారు నకముర (అమెరికా)తో గురువారం జరిగిన పోరులో గుకేశ్ 42 ఎత్తుల్లో విజయం సాధించాడు. టోర్నీ తొలి రౌండ్‌లో కార్ల్‌సన్, రెండో రౌండ్‌లో అర్జున్ ఇరిగేశి చేతిలో గుకేశ్ ఓటమిపాలయ్యాడు. గత రెండు పరాజయాలను మరచి ఒక కొత్త టోర్నీ తరహాలో ఈ రౌండ్‌ను మొదలు పెట్టానని, విజయం దక్కడం సంతోషంగా ఉందని గుకేశ్ వ్యాఖ్యానించాడు. మరో వైపు ఫాబియానో కరువానా (అమెరికా) చేతిలో అర్జున్ ఇరిగేశి పరాజయం పాలవగా...వీ యి (చైనా) చేతిలో అనూహ్యంగా మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే) అనూహ్యంగా ఓటమిపాలయ్యాడు. మూడు రౌండ్‌ల తర్వాత కరువానా అగ్రస్థానంలో ఉండగా, అర్జున్ రెండో స్థానంలో ఉన్నాడు. మరో వైపు మహిళల విభాగంలో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతోంది. మూడో రౌండ్‌లో హంపి...సారా ఖదమ్ (స్పెయిన్)పై గెలుపొందింది. మరో పోరులో జు వెన్ జున్ (చైనా)...భారత్‌కు చెందిన వైశాలిపై విజయం సాధించింది.



# నీ ఈగోను జేబులో పెట్టుకో శ్రేయస్ పంజాబ్ కెప్టెన్‌పై మూడీ ఫైర్



స్పోర్ట్స్ న్యూస్ ,30 మే( క్రాంతి న్యూస్ ): ఐపీఎల్-2025 క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్‌కు ఘోర పరాభవం ఎదురైంది. గురువారం ముల్లాన్‌పూర్ వేదికగా ఆర్సీబీతో జరిగిన తొలి క్వాలిఫయర్ మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో పంజాబ్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ బ్యాటర్లు తీవ్ర నిరాశపరిచారు. ఆర్సీబీ బౌలర్ల ధాటికి పంజాబ్ బ్యాటర్లు విల్లవిల్లాడారు.

దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కేవలం 101 పరుగులకే ఆలౌటైంది. ఆ లక్ష్యాన్ని ఆర్సీబీ పది ఓవర్లలోనే ఛేదించి విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో దారుణ ప్రదర్శన కనబరిచిన పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ టామ్ మూడీ విమర్శల వర్షం కురిపించారు.

పరిస్థితులకు తగ్గట్టు బ్యాటింగ్ చేయడం నేర్చుకో అయ్యర్ అంటూ ఆయన మండిపడ్డారు. కాగా కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన అయ్యర్ ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయాడు. బాధ్యతాయుతంగా ఆడాల్సిన శ్రేయస్.. హాజిల్‌వుడ్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి వికెట్ కీపర్‌కు దొరికిపోయాడు. శ్రేయస్ కేవలం రెండు 2 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరాడు.

అదేవిధంగా టీ20ల్లో అయ్యర్‌పై హాజిల్‌వుడ్‌కు మంచి రికార్డు ఉంది. ఈ ఆసీస్ స్పీడ్ స్టార్ అయ్యర్‌ను నాలుగు సార్లు టీ20ల్లో ఔట్ చేశాడు. అయినప్పటికి అతడి బౌలింగ్‌లో నిర్లక్ష్యంగా షాట్ ఆడి అయ్యర్ ఔటయ్యాడని మూడీ వంటి దిగ్గజాలు విమర్శలు గుప్పిస్తున్నారు.

“శ్రేయస్ అయ్యర్ పరిస్థితులకు తగ్గట్టు ఏ మాత్రం ఆడలేదు. కెప్టెన్‌గా తన బాధ్యతను కూడా మర్చిపోయాడు. గతంలో చాలా సార్లు తనను హాజిల్‌వుడ్ ఔట్ చేశాడని అయ్యర్‌కు బాగా తెలుసు. అయినప్పటికి జాగ్రత్తగా ఆడకుండా ఈగోకి పోయి తన వికెట్‌ను సమర్పించుకున్నాడు.

కొన్నిసార్లు మన అహాన్ని జేబులో పెట్టుకుని ముందుకు సాగాలి. అప్పుడే విజయాలు సాధించగలము” అని మూడీ పేర్కొన్నారు. కాగా ఈ ఏడాది సీజన్ అసాంతం తన కెప్టెన్సీ, బ్యాటింగ్‌తో ఆకట్టుకున్న శ్రేయస్.. కీలకమైన మ్యాచ్‌లో మాత్రం విఫలమై విమర్శలను ఎదుర్కొంటున్నాడు.


# సడన్‌గా ఇంగ్లండ్‌కు కేఎల్ రాహుల్..




స్పోర్ట్స్ న్యూస్ ,30 మే( క్రాంతి న్యూస్ ): టీమిండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ .. హుటాహుటిన ఇంగ్లండ్ వెళ్లనున్నాడు. సోమవారం అతను ఇంగ్లండ్ వెళ్లేందుకు సిద్ధం అవుతున్నాడు. జూన్‌లో ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు రెఢీ అవుతున్న సీనియర్ టీమిండియా క్రికెటర్.. ప్రిపరేషన్ కోసం ముందే వెళ్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపు ఆడిన కేఎల్ రాహుల్.. ప్రస్తుతం ఇంగ్లండ్‌లో టూరు చేస్తున్న ఇండియా ఏ జట్టు తరపున ఆడాలనుకుంటున్నాడు. సీనియర్ల టెస్టు సిరీస్ కు ఎంపికైన అతను.. ప్రాక్టీసు కోసం ముందే ఇంగ్లండ్‌కు వెళ్లాలనుకుంటున్నాడు. దీని కోసం అతను బీసీసీఐ నుంచి పర్మిషన్ కూడా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టు టెస్టు మ్యాచ్ ఆడనున్నది. మే 30వ తేదీ నుంచి క్యాంటర్ బరీలో తొలి టెస్టు జరగనున్నది అయితే ఆ మ్యాచ్‌ను రాహుల్ అందుకోలేడు. కానీ రెండవ మ్యాచ్‌లో ఆడేందుకు అనుమతి పొందిన కేఎల్ రాహుల్.. తొందరగా ఇంగ్లండ్ వెళ్లేందుకు రెఢీ అయ్యాడు. సోమవారం ఇంగ్లండ్‌కు రాహుల్ వెళ్తున్నాడని, ఇండియా ఏ తరపున రెండో అనధికార టెస్టులో ఆడనున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.జూన్ 6వ తేదీన ఇండియా ఏ, ఇంగ్లండ్ లయన్స్ జట్ల మధ్య రెండో అన్‌అఫీషియల్ టెస్టు ప్రారంభంకానున్నది. ఇక సీనియర్ మెన్స్ క్రికెట్ జట్టు జూన్ 13వ తేదీన ప్రాక్టీసు మ్యాచ్ ఆడనున్నది. 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జూన్ 20వ తేదీ నుంచి లీడ్స్‌లో

## పాముని పట్టుకొని థియేటర్‌లోకి వచ్చిన మహేష్ ఫ్యాన్

సూపర్ స్టార్ మహేష్ బాబుకి ఏ రేంజ్‌లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమా రిలీజ్ అవుతుంది అంటే ఫ్యాన్స్ పండగ వచ్చినట్టు ఫీలవుతుంటారు. అయితే కొన్ని సార్లు ఈ ఫ్యాన్స్ వలన మహేష్ బాబు కొంత ఇబ్బంది పడే పరిస్తితి నెలకొంది. అయితే మహేష్ బాబు నటించిన ఖలేజా చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు రాగా, ఈ రీరిలీజ్‌కి మంచి ఆదరణ ఏర్పడింది.





ఖలేజా రీరిలీజ్ సందర్భంగా ఓ అభిమాని చేసిన పని ఇప్పుడు చర్చనీయాంశం అవుతుంది. ఖలేజా సినిమాలో మహేష్ ఎంట్రీ సీన్‌ను అనుకరించి తోటి అభిమానుల గుండె ఆగినంత పని చేశాడు. మహేష్ అభిమాని ఓవరాక్షన్‌తో ఫ్యాన్స్ హడలిపోయారు.విజయవాడలోని ఓ థియేటర్‌లో ఖలేజా మూవీని చూసేందుకు వచ్చిన ఓ అభిమానిఏకంగా నిజమైన పాము పిల్లతో థియేటర్లోకి అడుగుపెట్టాడు. మొదట అది రబ్బర్ పాము అని లైట్ తీసుకున్న ఫ్యాన్స్.. నిజమైన పాము అని తెలియడంతో ఉరుకులు పెట్టారు. థియేటర్ యజమానికి ఈ విషయం తెలియడంతో సదరు అభిమానిని బయటకు పంపించేశారు. ఈ ఘటనతో కాసేపు థియేటర్‌లో గందరగోళం నెలకొంది. కాగా, మహేష్ ఎంట్రీ సీన్‌లో పాముతో నడిచొచ్చే సీన్ వీర లేవల్లో ఉంటుంది. అందుకు సదరు అభిమాని మహేష్ ఎంట్రీ సీన్‌ను యదావిధిగా అనుకరించాడు అని అనుకుంటున్నారు.

## తప్పు చేస్తేనే క్షమాపణలు చెబుతాను: కమల్ హాసన్



కన్నడ భాషపై తాను చేసిన కామెంట్స్ విషయంలో క్షమాపణలు చెప్పాలని వస్తోన్న డిమాండ్లను కమల్ హాసన్ తోసిపుచ్చారు. తప్పు చేస్తేనే క్షమాపణలు చెబుతానని అన్నారు. 'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆయన కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో తాజాగా ఆయన చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

"నేను ఏ విషయంలోనైనా తప్పు చేస్తేనే క్షమాపణలు చెబుతాను. లేదంటే చెప్పను. అది నా శైలి. భారత్ ప్రజాస్వామ్య దేశం. నేను చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముతాను. వాటిని గౌరవిస్తాను" అని చెప్పారు. ఈ విషయంలో ప్రజలు జోక్యం చేసుకోవద్దని కోరారు. ఇక తమిళం నుంచి కన్నడ పుట్టిందంటూ కమల్ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే అధికార, విపక్ష పార్టీలు ఆగ్రహం వ్యక్తంచేయగా.. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా తీవ్రంగా స్పందించింది. నేటి(మే 30)లోగా క్షమాపణ చెప్పకుంటే.. ఆయన 'థగ్ లైఫ్' సినిమా విడుదలను రాష్ట్రంలో అడ్డుకుంటామని స్పష్టంచేసింది.

కన్నడ భాషపై కమల్ హాసన్ వ్యాఖ్యలు.. భాజపా ఆగ్రహం

మరోవైపు తన కామెంట్స్‌పై ఇప్పటికే కమల్ హాసన్ వివరణ ఇచ్చారు. అవి ప్రేమతో చేసిన వ్యాఖ్యలేనని, ప్రేమ ఎన్నడూ క్షమాపణ చెప్పదన్నారు. భాష చరిత్ర గురించి ఎంతోమంది చరిత్రకారులు తనకు చెప్పారని, తన వ్యాఖ్యల్లో మరో ఉద్దేశం లేదన్నారు. అయితే, భాష గురించి మాట్లాడే అర్హత రాజకీయ నాయకులకు లేదని, ఇది తనకు కూడా వర్తిస్తుందన్నారు.


## ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు రావడం నా అదృష్టం: బాలకృష్ణ



గద్దర్ సినీ పురస్కారాల్లో భాగంగా తనకు ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు ప్రకటించడంపై నటుడు నందమూరి బాలకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఎంతో ప్రత్యేకమైన ఈ సమయంలో ఇలాంటి పురస్కారానికి తాను ఎంపిక కావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

"ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పూర్తి చేసుకున్న అద్భుతమైన ఘడియలు ఒకవైపు.. ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 సంవత్సరాల అమృతోత్సవాలు జరుగుతోన్న శుభ ఘడియలు మరోవైపు.. నటుడిగా నేను 50ఏళ్ల స్వర్ణోత్సవం పూర్తి చేసుకున్న శుభ సందర్భం ఇంకొక వైపు.. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పద్మభూషణ్‌తో సత్కరించిన ఇలాంటి తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' ప్రకటించడం నా అదృష్టం. దీనిని దైవ నిర్ణయంగా, నా తండ్రి ఆశీర్వాదంగా భావిస్తున్నా. ఇలాంటి ప్రతిష్ఠాత్మకమైన పురస్కారానికి నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జ్యూరీ సభ్యులకు కృతజ్ఞతలు. ప్రపంచం నలుమూలలా ఉన్న తెలుగు ప్రజల దీవెనలు, భగవంతుడి ఆశీస్సులు నాకు ఎల్లవేళలా ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా" అని బాలయ్య తెలిపారు.

## ఒకే సినిమాకు రెండు రాష్ట్రాల్లో అవార్డులు ఇస్తే బాగోదు: మురళీమోహన్



ఏపీలోనూ సినీ అవార్డులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని ప్రముఖ సినీనటుడు మురళీమోహన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించే గద్దర్ అవార్డుల ప్రకటన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒకే తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు అవార్డులు ఇవ్వడం బాగుండదన్నారు. దీనిపై రెండు ప్రభుత్వాలు ఒక అవగాహనకు రావాలని.. ఒక ఏడాది తెలంగాణ, మరో ఏడాది ఏపీ ప్రభుత్వాలు పురస్కారాలను ప్రకటించాలని సూచించారు.

"తెలంగాణలో ఈ సినిమాకు.. ఆంధ్రాలో ఆ సినిమాకు అవార్డు ఇచ్చారనేది వివాదానికి దారితీస్తుంది. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలూ కావాలి. ఒక రాష్ట్రం ఎక్కువ.. మరో రాష్ట్రం తక్కువ కాదు. సినిమాకు సంబంధించి తెలుగు ప్రేక్షకులంతా ఒకటే. మన సినిమాలు ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శితమవుతున్నాయి. తెలుగు సినిమాలను మనకంటే ముందు అమెరికా వాళ్లు చూస్తున్నారు" అని మురళీమోహన్ అన్నారు.

## పూరి సేతుపతి ప్రాజెక్ట్‌లో రాధికా ఆప్టే.. స్పందించిన నటి



టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరిసేతుపతి అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. 'పూరి కనెక్ట్స్' బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. అయితే ఇటీవల ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

తాజాగా ఈ వార్తలపై స్పందించింది రాధికా ఆప్టే. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. తాను ఈ సినిమాలో భాగమైనట్లు తనకే తెలియదని రాధికా ఆప్టే సరదాగా చెప్పారు. ఇలాంటి ఊహా

గానాలు తనకు ఆశ్చర్యం కలిగిస్తాయని, ఈ వార్తల గురించి తనకేమీ తెలియదని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాలు చాలా ఫన్నీగా అనిపిస్తాయని వెల్లడించారు.

దర్శకుడు పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో విజయ్ సేతుపతిని ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో చూపించనున్నట్లు పూరి జగన్నాథ్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమవుతుందని సమాచారం.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com